## క్లుప్తంగా

### నేడు కాణిపాకానికి పాదయాత్ర

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలో రావాలని బుధవారం ఆ పార్టీ నగర అధ్యక్షులు జ్ఞానజగదీష్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నారు. ఉదయం 6.30 గంటలకు గాంధీవిగ్రహం నుంచి కాణిపాకం వరకు జరిగే యాత్రను ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యేగా విజయానందరెడ్డి, ముఖ్యమంత్రిగా జగనన్న అధికారంలో రావాలని కోరుతూ వినాయకస్వామిని దర్శించుకోనున్నట్లు వివరించారు.

### ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ



తనిఖీలో డీఎంహెచ్‌ఓ ప్రభావతి

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు నగరం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలోని ఏఆర్ సెంటర్‌ను మంగళవారం డీఎంహెచ్‌ఓ ప్రభావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, పలు రికార్డులను పరిశీలించారు. రక్తపరీక్షలు, రోగులకు అందే వైద్య సేవలపై ఆరా తీశారు. రక్తపరీక్ష చేసే విషయంలో నిర్లక్ష్యం వద్దని సిబ్బందికి తమె సూచించారు. కార్యక్రమంలో టీబీ అధికారి వెంకటప్రసాద్, వైద్యులు రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

చిత్తూరు రూరల్(కాణిపాకం): స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో ప్రభావతిదేవి హెచ్చరించారు. చిత్తూరు నగరంలోని తన కార్యాలయంలో మంగళవారం స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు సమావేశం నిర్వహించి మాట్లాడారు. పీసీపీఎన్‌డీటీయాక్ట్ ప్రకారం గర్భిణులకు స్కానింగ్ చేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. జరిమానాతో పాటు కేసులుంటాయన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్‌లు చేయకూడదన్నారు. కచ్చితంగా రిజిస్ట్రేషన్‌తో స్కానింగ్ సెంటర్లను నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్, రామ్మోహన్ పాల్గొన్నారు.

### త్రైత సిద్ధాంత క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్‌సీపీకి మద్దతు పలికారు. గిరింపేటలో మంగళవారం త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్‌ను చిత్తూరు అభ్యర్థి విజయానందరెడ్డి ఆవిష్కరించారు. తెలుగునెలలు, వాటి విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకాల సారాంశంతో క్యాలెండర్‌ను పొందుపరిచామని సభ్యులు తెలిపారు. ఆంగ్ల తేదీలు, తెలుగు తిథులతో పొందుపరిచిన క్యాలెండర్లను అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు ధనుంజయ, చంద్రబాబు, లత, వాణిశ్రీ, చాముండేశ్వరి, నారాయణ, కుమారి, చలపతి, హేమంత్, ఈశ్వర్, కిరణ్, మహీధర్, సాయి, ధర్మేష్, ఆనంద, వాణిశ్రీ, శాంతమ్మ, విమలమ్మ, నాగమ్మ, చిట్టెమ్మ, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ముమ్మరంగా వాహనాల తనిఖీలు



గొల్లమడుగు చెక్‌పోస్ట్‌లో రిజిస్టర్లను చెక్‌చేస్తున్న డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి

గుడిపాల: వాహనాల తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గొల్లమడుగు వద్ద ఉన్న అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల తనిఖీలో భాగంగా అన్ని వాహనాలను చెక్‌చేసి రిజిస్టర్‌లో ఎంట్రీ వేస్తున్నారా లేదా అన్న విషయంపై ఆరా తీసి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఎస్ఎస్‌టీ టీంలీడర్ గణపతి, ఏఆర్ ఎఎస్‌ఐ నాగరాజ్, హెడ్‌కానిస్టేబుల్ హరి, ఎబినేషన్, కానిస్టేబుల్ చిన్నతంబి పాల్గొన్నారు.

### 70 మంది హోమ్ ఓటింగ్ వినియోగం

చిత్తూరు కలెక్టరేట్: నియోజకవర్గ పరిధిలో 70 మంది వృద్ధులు, దివ్యాంగులు హోం ఓటింగ్ సద్వినియోగం చేసుకున్నారని ఆర్‌ఓ శ్రీనివాసులు వెల్లడించారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ పరిధిలో మొత్తం 76 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఇందులో ఇప్పటి వరకు 70 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. ఒకరు మృతి చెందగా, ఇద్దరు అందుబాటులో లేరని, ఒకరు ఓటు వేసేందుకు ఇష్టం చూపలేదని, మరో ఇద్దరు ఆస్పత్రిలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

గుడిపాల: పశుమందలో ప్రచారం చేస్తున్న నాయకులు, చిత్తూరు: కరపత్రాలు అందజేస్తున్న రావూరిఈశ్వర్‌రావు, గుడిపాల: ఓటును అభ్యర్థిస్తున్న నాయికులు







# ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం..
# జగనన్న రుణం తీర్చుకుందాం

- వైఎస్సార్‌సీపీ వస్తేనే పథకాలు ఇంటికి వస్తాయి
- ఎన్నికలప్పుడు మాత్రమే ఆర్భాటం చేసే టీడీపీని నమ్మొద్దు
- జన్మభూమి కమిటీల అరాచకాలు గుర్తు చేసుకోండి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి



ఎన్నికల ప్రచారంలో ఓటరుకు నమస్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటేసి, గడప వద్దకే పాలన తీసుకొచ్చిన జగనన్న రుణం తీర్చుకుందాం అని చిత్తూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం 18వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, 17వ డివిజన్‌లో కార్పొరేటర్ పద్మావతి, కో–ఆప్షన్ సభ్యుడు చందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం చేశారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. స్పందించిన స్థానికులు జగనన్నను మళ్లీ సీఎం చేసుకుంటామని నినదించారు. అనంతరం విజయానందరెడ్డి మాట్లాడుతూ, సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగుతాయన్నారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను, అధికారంలోకి వచ్చిన ఆయన విస్మరించిన తీరును ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే, ఎవరూ ఆయన్ను నమ్మరని చెప్పారు. జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నవరత్నాల ద్వారా పేద కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే ఆర్భాటం చేసే టీడీపీ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. టీడీపీకి అధికార దాహం తప్ప ప్రజాసేవపై ఆసక్తి లేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చేసిన అరాచకాలు, తమ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలు అందరికీ తెలుసని వివరించారు. ఈ ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ వైపే ప్రజలుంటారన్న జగనన్న నమ్మకాన్ని నిజం చేయాలని కోరారు. అధికారంలో రాగానే జగనన్న నాయకత్వంతో చిత్తూరుకు శాశ్వత తాగునీటి సరఫరా అందిస్తామని హామీనిచ్చారు. పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఎన్నికలు సమీపించడంతో టీడీపీ నాయకులు డబ్బులు పంచి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నరన్నారు. స్థానికేతరులకు ఎమ్మెల్యే, ఎంపీగా టికెట్లు ఇచ్చారన్నారు. వారు అధికారంలో వస్తే అందుబాటులో ఉండరన్నారు. స్థానికంగా ప్రజలకు సేవ చేస్తూ, అందరి కష్టాలు తెలిసిన వారిని ఎన్నుకోవాలని వివరించారు. కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు చల్లాముత్తు, దేవరాజులు, రాజశేఖర్, శేఖర్, ప్రభ, గోపి, డాక్టర్ రంగనాథన్, మురళీ, భాస్కర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, రమేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

#### దొడ్డిపల్లెలో ప్రచారం

ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆ పార్టీ బీసీ నాయకులు రావూరి ఈశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం రాత్రి దొడ్డిపల్లెలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి అందరినీ పలకరించారు. నవరత్నాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మళ్లీ సంక్షేమం అందాలంటే జగనన్న రావాలని కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శివ పాల్గొన్నారు.





గుడిపాల: శ్రీరంగంపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, చిత్తూరు: ఎన్నికల ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న విజయానందరెడ్డి

## ఇరువారంలో దళితుల నిరసన



నిరసన ప్రదర్శనలో భాగంగా ర్యాలీగా వెళ్తున్న దళితులతో గాయత్రీదేవి

చిత్తూరు కార్పొరేషన్: ఎస్సీ ఎస్టీలపై టీడీపీ అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, దళితులు నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు డేవిడ్ ఆధ్వర్యంలో, పార్టీ మహిళ విభాగం మాజీ అధ్యక్షురాలు గాయత్రీదేవి అధ్యక్షతన మంగళవారం ఇరువారం సర్కిల్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. వారు మాట్లాడుతూ బడుగులను చులకనగా చూస్తూ అహంకార ధోరణితో మాట్లాడటం సరికాదన్నారు. డబ్బులు ఎక్కువగా ఉన్నాయన్న ధీమాతో వారు ఇష్టారాజ్యంగా మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని చెప్పారు.

#### టీడీపీ కవ్వింపు చర్యలు

అనంతరం ర్యాలీగా బయలుదేరుతుండగా పక్క డివిజన్ల నుంచి వచ్చిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ ప్రచార రథానికి అడ్డంగా బైక్ పెట్టి కవ్వింపు చర్యలకు దిగారు. దారి ఇవ్వాలని కోరగా ఇవ్వకపోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో టీడీపీ ప్రచార రథాన్ని ఎదురుగా పెట్టి జగన్‌కు వ్యతిరేకంగా పాటలు పెట్టారు. అందరూ గుంపులుగా చేరడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురికి నచ్చచెప్పడంతో విషయం సద్దుమణిగింది.



కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న టీడీపీ కార్యకర్తలు

## బాబు వస్తే పింఛను కోసం అగచాట్లు తప్పవు



సమావేశంలో మాట్లాడుతున్న గాయత్రీదేవి



పాల్గొన్న వృద్ధులు

చిత్తూరు కార్పొరేషన్: చంద్రబాబు అధికారంలోకి వస్తే అవ్వాతాతలు పింఛన్ తీసుకోవాలంటే అగచాట్లు తప్పవని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నాయకురాలు గాయత్రీదేవి తెలిపారు. ఇరువారంలో మంగళవారం నాయకులు డేవిడ్ ఆధ్వర్యంలో పింఛన్‌దారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వలంటీర్ల ద్వారా ప్రతినెలా ఒకటోతేదీ ఇంటింటికీ వచ్చి పింఛన్లు తీసుకునేవారు. ప్రస్తుతం ఎందుకు ఎండలో బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతున్నారు అని ప్రశ్నించగా చంద్రబాబు వల్లే అని వృద్ధులు సమాధానం ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఇంటికి పింఛన్, రేషన్ రావన్నారు. పెత్తందారీ వ్యవస్థను తీసుకొచ్చి నిమ్న వర్గాలను అణిచివేస్తారని వివరించారు.

## సకాలంలో వైద్యసేవలు అందిస్తున్నాం

గుడిపాల: ప్రతి గ్రామంలో సకాలంలో వైద్యసేవలు అందిస్తున్నామని డాక్టర్ చంద్రమహేష్ అన్నారు. గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ వైద్యసేవలు అందించనున్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా మంచం పట్టిన రోగుల ఇంటి వద్దకే వెళ్లి వైద్యం అందించనున్నట్లు వివరించారు. అనంతరం గర్భిణులు, షుగర్ పేషెంట్లకు వైద్యం చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 66 మంది రోగులకు చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంధ్య, చంద్ర, సోనియా పాల్గొన్నారు.



గుడిపాలలో వైద్యసేవలు నిర్వహిస్తున్న దృశ్యం

## గాలీవాన నష్టం

చిత్తూరు కార్పొరేషన్: ట్రాన్స్‌కో చిత్తూరు అర్బన్ డివిజన్ పరిధిలో సోమవారం రాత్రి వచ్చిన గాలీవానతో ఆ శాఖకు రూ.24.32 లక్షలు నష్టం ఏర్పడిందని ఈఈ పద్మనాభపిళ్లై తెలిపారు. పలు ప్రాంతాల్లో చెట్లు కూలడంతో విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయి. దీంతో సరఫరాలో అంతరాయం ఏర్పడింది. 11 కేవీ విద్యుత్ స్తంభాలు 22, ఎల్‌టీవి 23, 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ 1, 25 కేవీవి 25, 15 కేవీవి 11, కండక్టర్ 1550 మీటర్లు, కేబుల్ 230 మీటర్స్, 11 డిస్కులు 28, 11 కేవీ పిన్స్ 17 చొప్పున మరమ్మతు అయిందన్నారు. సిబ్బంది పునరుద్ధరణ పనులు చేపట్టారన్నారు.





తేనెబండలో ఇంటిపై కూలిన చెట్టు, సంతపేటలో పునరుద్ధరణ పనులు చేపడుతున్న సిబ్బంది